విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



ప్రాజెక్టులకు భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి

అధికారులకు కలెక్టర్ ఆదేశం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లాలో మంజూరై చేపడుతున్న వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్ బాబుఅధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయంలో జాతీయ రహదారులకు, పోర్టులు, రైల్వే, పరిశ్రమల ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్‌లో వున్న భూసేకరణ ప్రక్రియపై కలెక్టర్ చక్రధర్ బాబు, జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్ తో కలిసి రెవెన్యూ డివిజన్ అధికారులు, సంబంధిత ప్రాజెక్టుల ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి డివిజన్ల వారీగా సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు మంజూరైన వివిధ ప్రాజెక్టులకు కావలసిన భూములను సేకరించడంలో రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతి ప్రాజెక్టుకు సంబంధించి ప్రాజెక్టు వారీగా నిర్దిష్టమైన గడువును నిర్ధారించుకొని ఆ గడువులోపు భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసేలా రెవెన్యూ అధికారులు దృష్టి సారించాలన్నారు. జిల్లాకు మంజూరైన వివిధ ప్రాజెక్టులకు కావలసిన భూములు సేకరించడంతో పాటు అడ్వాన్స్ పొజిషన్ ఇవ్వడంలో చాలా ఆలస్యం అవుతోందని, రెవెన్యూ డివిజనల్ అధికారులు ఎటువంటి జాప్యం చేయకుండా ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ ప్రక్రియను త్వరితగతిన చేపట్టి పూర్తి చేయా లన్నారు. నేషనల్ హైవేస్, రైల్వేస్, ఎపిఐఐసి, పోర్టు తదితర ప్రాజెక్టులకు సంబంధిం చిన భూసేకరణలో సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని పని చేయాలన్నారు. భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసి, సంబందిత ప్రాజెక్టులకు అప్పగించిన భూముల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. రెవెన్యూ, సంబంధిత ప్రాజెక్టుల అధికారులు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన భూసేకరణ ప్రక్రియ ను పూర్తి చేసి ఆయా ప్రాజెక్టు లను త్వరగా ప్రారంభిం చేలా చర్యలు తీసు కోవాలని కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కందుకూరు సబ్ కలెక్టర్ ఎస్.ఎస్. శోభిక, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, నెల్లూరు, కావలి, ఆత్మకూరు ఆర్.డి.ఓలు మలోల, శీనా నాయక్, కరుణకుమారి, రామాయపట్నం పోర్టు లైజనింగ్ అధికారి ఐ.వి.రెడ్డి, ఏపీఐఐసీ, ఆర్.అండ్ బి., రైల్వే, నేషనల్ హైవే అధికారులు, భూ సేకరణ విభాగం కలెక్టరేట్ అధికారులు పాల్గొన్నారు.

సృష్టిలో తల్లికన్నా మించినవారు మరొకరు లేరు

విశాలాంధ్ర- బిట్రగుంట: సృష్టిలో తల్లి కన్న మించినవారు మరొకరు లేరని రామిశెట్టి వెంకట సుబ్బారావు ట్రస్ట్ నిర్వాహకులు మెతుకు రాజేశ్వరి అన్నారు. బోగోలు మండలం బిట్రగుంట పంచాయతీ కొండబిట్రగుంటలోని బండవారు కాలనీలో జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పేదలకు దుస్తులు, భోజనం, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సృష్టికి మూలం స్త్రీ మూర్తి అని మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు. రామిశెట్టి వెంకట సుబ్బారావు తన ట్రస్ట్ ద్వారా మహిళలకు స్వయం ఉపాధి కోసం కుట్టు శిక్షణ, బ్యూటీషన్, ఎంబ్రాయిడరీ వంటి చేతి పనులను ఉచిత శిక్షణ అందచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సరస్వతి నమస్తుభ్యం వ్యవస్థాపకులు మద్దులూరి. ప్రసాద్ రావు, గిరిజన నాయకుడు జయింపు. అశోక్, వెంకటేశ్వర్లు, ఎం.రమేష్ బాబు, తదితరులు ఉన్నారు. అలాగే మెతుకు రాజేశ్వరి తల్లి కత్తి. సులోచనమ్మ 9వ వర్ధంతి సందర్భంగా బ్రహ్మనులకు మోయన్నాలను పంపిణీ చేశారు.

మునిసిపల్ హైస్కూల్ లో బ్యాటరీలు చోరీ

విశాలాంధ్ర - కావలి: పట్టణంలోని శ్రీ పొట్టి శ్రీరాములు మునిసిపల్ హై స్కూల్ లో ఆదివారం రాత్రి 20 బ్యాటరీలు చోరీకి గురయ్యాయి. స్కూల్ ప్రిన్సిపాల్ సుబ్బారావు మాట్లాడుతూ గతంలో కుడా ఈ స్కూల్ లో అనేక చోరీలు జరిగా యన్నారు. గత నెల 8 బ్యాటరీలు చోరీకి గురయ్యా యన్నారు. కుళాయిలు, ఇతర సామాగ్రి కుడా చోరీకి గురవుతున్నా యన్నారు. స్కూల్ కు వాచ్ మాన్ కావాలని అనేక మార్లు మునిసిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. వెంటనే స్కూల్ కు వాచ్ మెన్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

భోజన పథకంను పరిశీలించిన ఎంపీపీ

విశాలాంధ్ర- నెల్లూరు: కోవూ రు మండలం లోని లేగుంట పాడు గ్రామంలో ఉన్న ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని సోమవా రం తనిఖీ చేసి వివరాలు ను కోవూ రు ఎంపీపీ పార్వతి అరా తీశారు. ఈ సందర్భంగా మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందుతోందా అంశాలను పరిశీలించి ఉపాధ్యాయు ల తో మాట్లాడారు. ఈ మె వెంట, ఎంపీటీసీ పుచ్చల పల్లి శ్రీనివాసులు రెడ్డి, ఎంపీటీసీ, తలపల వేణు, ఎపిఎం వెంకటస్వామి, మండలకో ఆప్షన్ సభ్యులు, జుబేర్ బాషా విద్యార్థి విభాగం అధ్యక్షులు, నెట్రం బాక సాయి,సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో 'ఇదేం కర్మ ఈ రాష్ట్రానికి'

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మేజర్ పంచాయతీ లోని మల్ల మ్మ గుంటలో టిడిపి తలపెట్టిన ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారని తిరుపతి పార్లమెంట్ జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు, రాపూరు పట్టణాధ్యక్షులు షేక్ ముక్తార్ తెలిపారు. ముక్తార్ మాట్లాడుతూ సోమవారం సాయంత్రం 5 గం టలకు రాపూరు పంచాయతీ పరిధిలోని మల్లమ్మ గుంటలో జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు పిలుపు మేరకు వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ కురుగొండ్లరామకృష్ణ ఆదేశాల మేరకు రాపూరు మండలం రాపూరు మేజర్ పంచాయతీ లోని మల్లమ్మ గుంట 69 వ బూత్‌లో ఇదేమి ఖర్మ ఈ రాష్ట్రానికి అనే కార్యక్రమం భాగంగా గడపగడపకు వెళ్లి ఈ రాష్ట్రంలో తినే వస్తువు నుండి తాగే వస్తువు వరకు పెట్రోలు గా ని డీజల్ గాని నిత్యవసర సరుకులు గాని, కరెంటు చార్జీలుగాని ధరలు మండి పోతు న్నాయని స్వయంగా ప్రజల వద్దకు వెళ్లి ప్ర తి గడపలో మహిళా తల్లులతో ఎలా ఉన్నారు? అని తెలుసుకున్నారు. వారి సమస్యలను రాబోయే టిడిపి ప్రభుత్వం లో ఈ సమస్యలన్నీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరి స్తామన్నారు. వెంకటగిరిలో రామకృష్ణను గెలిపించి ప్రభుత్వం వచ్చిన తర్వాత మీ సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారని షేక్ ముక్తార్ అన్నారు. ఈ కార్యక్రమంలో 69వ బూత్ కన్వీనర్ షేక్ గౌస్ బాష, మల్లికా పెంచలయ్య, స య్యద్ జ్యోతి సిరిపురం రాజా షేక్ లతీఫ్, షేక్ మున్నా, షేక్ జమీ,ర్ షేక్ నయీమ్ గజరా పోలిశెట్టి, పట్టణ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రలో ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర- వలేటి వారిపాలెం: టిడిపి జాతీయ ప్రధాన కార్య దర్శి లోకేష్ యువ గళం పాదయాత్ర, సోమవారం తిరుపతి జిల్లా నగరి నియోజక వర్గంలో కొనసాగింది. కందుకూరు నియో జకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వర రావు సోమవారం లోకేష్ తో ప్రత్యేకం గా భేటీ అయ్యారు. పాదయాత్ర జరుగు తున్న తీరు, రోజు రోజుకీ పెరుగుతున్నప్రజాదరణ, ప్రభు త్వం సృష్టిస్తు న్న అడ్డంకులు, తదితర విషయాలపై ఇద్దరి మధ్య చర్చ జరిగింది. కందుకూరు నియోజక వర్గంలో పార్టీ కార్యక్రమాలు జరుగుతున్న తీరును కూడా లోకేష్ అడిగి తెలుసు కున్నా రు. అనంతరం లోకేష్ తో కలిసి, ఉదయం నుంచి నగరి నియోజకవర్గంలో జరిగిన పాదయాత్రలో నాగేశ్వర రావు వరుసగా రెండో రోజు కూడా పాల్గొన్నారు. పాదయాత్ర ప్రారంభమైన దగ్గర నుంచి సాయంత్రం పుత్తూరు వరకు పాదయాత్రలో లోకేష్ వెంట నడిచారు.కందుకూరు పట్టణ ఉలవపాడు మండల టీడీపీ నాయకులు నాగేశ్వరరావుతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు.

వినరో భాగ్యము విష్ణు కథ చిత్ర యూనిట్ సందడి

-నెల్లూరు ప్రజల ఆదరణ మరువలేనిది

-కథానాయకుడు కిరణ్ వెల్లడి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: నూతనంగా నిర్మించిన వినరో భాగ్యము విష్ణు కథ చిత్ర యూనిట్ నెల్లూరు నగరంలోని లీలామహల్ లో సోమవారం సందడి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిత్ర కథానాయకుడు కిరణ్ మాట్లాడుతూ గతంలో ఎస్ఆర్ కళ్యాణమండపం సినిమాను అభిమానులు ఆదరించారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే వినరో భాగ్యము విష్ణు కథ చిత్రం శివరాత్రి పండుగకు విడుదల కానుందని తెలిపారు. విడుదల కానున్న ఈ సినిమాని ప్రేక్షకులు, అభిమానులు ఆదరిస్తారని కోరారు. ఈ చిత్రం ప్రేక్షకుల ఆదరణ పొందే విధముగా నిర్మిం చారని, ప్రేక్షకులు అభిమానులు తప్పక చూడాలని పిలుపు నిచ్చారు. నెల్లూరు ప్రజల ఆదరణ తాను మరువలేనని ఆనందం వ్యక్తం ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కథానాయకి కాశ్మీరా, డైరెక్టర్ నందు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించండి: తహశీల్దారు

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ మండలంలో అమల్లో ఉన్నదని అందువల్ల ఎన్నికల నియ మావళిని ప్రతి ఒక్కరూ పాటిం చాలని తాసిల్దార్ సుభద్రమ్మ అన్ని రాజకీయ పార్టీల నాయకులకు సూచించారు. ఏఎస్ పేట మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాల యంలో తాసిల్దార్ సుభద్రమ్మ ఎంపీడీవో ఎం భాస్కర్ ఆధ్వర్యంలో ఎన్నికల నియమావళి పై రాజకీయ పార్టీ నాయకులతో సమావే శం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం కోడ్ అమల్లో ఉన్నందున సభలు సమావేశాలు ర్యాలీలు అనుమతి లేకుండా నిర్వహించ రాదన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే ఎన్నికల చట్టప్రకారం చర్యలు ఉంటాయన్నారు. ఈ సమావేశానికి వైసీపీకి చెందిన మండల పరిషత్ అధ్యక్షురాలు బి పద్మజా రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి, మండలం లోని సచివాలయాల పరిధిలో ఉన్న సచివాలయ కన్వీనర్లు, బిజెపి నాయకులు వెంకటేశ్వ ర రెడ్డి, కాంగ్రెస్, టిడిపి నాయకులు శ్రీధర్ నాయుడు, వామపక్షాల నాయకులు పాల్గొన్నారు.

41వ డివిజన్ కీలక సమావేశం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఎమ్మెల్యే కార్యాలయ డివిజన్ ఇంచార్జిగా అద్దంకి కృష్ణ నియామకం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో 41 డివిజన్ ముఖ్య నేతలతో సోమవారం సాయంత్రం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే కార్యాలయం నుంచి 41వ డివిజన్ ఇంచార్జ్ గా అద్దంకి కృష్ణని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నియమించి వ్యూహాత్మక కార్యాచరణలో భాగంగా నేతలు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. నమ్మిన కార్యకర్తలు, నేతల కోసం చివరి వరకు పోరాటం చేస్తామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి పేర్కొన్నారు.

బాడీ బిల్డింగ్స్ క్రీడా పోటీల ఎంపికలు

విశాలాంధ్ర - కావలి : జాతీయ స్థాయి జూనియర్ బాడీ బిల్డింగ్స్ క్రీడా పోటీలు మార్చి 5వ తేదిన ఢిల్లీలో జరుగనున్నాయని నెల్లూరు జిల్లా బాడీ బిల్డర్స్ ప్రధాన కార్యదర్శి వి.జనార్దన్ ఓ ప్రకటనలో తెలియజేశారు. ఇందుకోసంగా భీమవరంలో ఈ నెల 19వ తేది ట్రైలర్ సెలక్షన్లు జరుగుతున్నట్లు తెలిపారు. 21 సంవత్సరాలు నిండిన పురుషులు, మహిళలు పాల్గొనవచ్చునని అన్నారు. జిల్లా నుంచి వెళ్లే క్రీడాకారులు పూర్తి వివరాల కోసం ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా బాడీ బిల్డర్స్ అసోసియేషన్ సంప్రదించాలని ఆయన కోరా రు. అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముజీబ్ ను 9848583947 సంప్రదించాలని కోరారు.

నాగసముద్రం సచివాలయంలో చోరీ

విశాలాంధ్ర- నెల్లూరు: కలిగిరి మండలంలోని నాగసముద్రం పంచాయతీలోని సచివాల యంలో ఆదివారం రాత్రి చోరీ జరిగింది. రాత్రి పది గంటల సమయంలో ఖజారంతుల్లా అతను కారులో వచ్చి ఇనుప రాడ్డుతో సచి వాలయం తలుపులు పగలగొట్టి చోరీ చేస్తూ ఉండగా పొలాల్లో ఉన్న రైతులు శబ్దం విని వచ్చే లోపల దొంగ బయట పడి సిస్టమ్ లు (కంప్యూటర్) రోడ్ పక్కన పడ వేసి కారులో పరారు అవుతుండగా గ్రామస్తులు రెండు కిలోమీటర్లు వెంబడించి చీమలవారిపాలెం దగ్గర దొంగ ను పట్టుకుని వాలంటీర్లు, గ్రామ స్తులు పోలీస్ స్టేషన్‌కి సమా



చారం తెలిపారు. ఎస్ఐ సూర్య ప్రకాష్ రెడ్డి, పంచాయతి కార్యదర్శి వెలుగోటి మధు సంఘటన స్థలాన్ని పరిశీలించి చోరీ చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించి ఎంక్వయి రి చేస్తున్నామని తెలిపారు.

పూర్వ విద్యార్థికి ఘన సన్మానం

విశాలాంధ్ర -లింగసముద్రం : పాఠశాల పూర్వ విద్యార్థి గోసుల కీర్తి నాయుడు 2019 ఫిబ్రవరి 14న పుల్వామా దాడిలో భారతీయ వీర జవాన్లకు నివాళు లుగా జనవరి 1 2023 ఒంగోలు నుండి ఢిల్లీ రాజధానికి వరకు 24 రోజులపాటు రెండు వేల కిలోమీటర్లు సైకిల్ పై రోజుకు 955 కిలోమీటర్లు ప్రయాణం సాగించి అమరవీరులకు నివాళులు అర్పించిన సందర్భంగా పాఠశాల అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సూర్య ప్రకాష్ రావు , పూర్వ విద్యార్థి కీర్తి నాయుడు, ఉపాధ్యాయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం

విశాలాంధ్ర - కావలి: పట్టణంలోని 26 వ వార్డు చెరుకూరి వారి వీధి, బుడంగుంట గేటు ప్రాంతాలలో సీఐటీయూ, డివైఎఫ్ఐ, ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం పిడిఎఫ్ తరపున పట్టబద్దుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న మేగడ వెంకటేశ్వర రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అలాగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పొక్కి రెడ్డి బాబు రెడ్డి కి కూడా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కలిసి కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య, బోగిశెట్టి కిష్టయ్య, కె చెన్నయ్య, సీఐటీయూ పట్టణ కార్యదర్శి వై కృష్ణమోహన్, డివైఎఫ్ఐ నాయకులు పసుపులేటి పెంచల నరసింహం పాల్గొన్నారు.

డిప్యూటీ సిఎం నారాయణ స్వామితో పేర్నాటి సమావేశం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూ రు: విజయవాడలోని మిని స్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సిఎం కళత్తూరు నారాయణ స్వామితో వైసీపీ తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి సోమవా రం సమావేశమయ్యారు. ఎమ్మెల్సీ ఎన్నిక లకు సంబంధించి కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో వీరి సమావేశం అత్యంత ప్రాధాన్యత సంతరించుకొంది. మార్చి 13న జరగనున్న పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏ విధంగా ముందుకు వెళ్లాలి? అనే అంశంపై సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. మంత్రి మాట్లాడుతూ గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో మొద టి విడత ఎన్నికల ప్రచారం పూర్తి చేసుకోని నియోజకవర్గంలో ముందు న్నామని, మలివిడత ప్రచారాన్ని త్వరగా ముగించి, ఎన్నికలకు సన్నద్ధమ వుతున్నా మని తెలిపారు. ఈ సమావేశంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ ఎంసీ విజయా నంద రెడ్డి పాల్గొన్నారు.

లెప్రాసి కాలనీని సందర్శించిన వైద్య, ఆరోగ్యశాఖ అధికారి

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలంలోని రావిగుంట పల్లి పరిధిలోని నజరేత లెప్రేసి కాలనీ ని సోమవారం నెల్లూరు జిల్లా అదనపు వైద్య, ఆరోగ్యశాఖా ధికారి(టి.బి, ఎయి డ్స్, లేప్రోసి) డాక్టర్ వెంకట ప్రసాద్ సంద ర్శించారు. ప్రస్తుతం ఈ కాలనీలో 28మంది లెప్రోసి వ్యాధి గ్రస్తులుకి పునరావాసం ఏర్పాటు చేశారు. లెప్రోసి పేషెంట్స్‌కి వారు తీసుకో వలసిన జాగ్రత్తలు సలహాల గురించి వివరిం చారు. ఈ సందర్భంగా వేపినాపి పిహెచ్‌సి హెల్త్ సూపరువైజర్ జి. లింగమూర్తి డొనేట్ చేసిన ప్లాస్టిక్ టబ్‌లను లెప్రోసి పేషెంట్స్ కి అందించారు. ఎఎస్ఎంఆర్ కాంతమ్మ, ఎంపిహెచ్ఏ (ఎం) జి. సి వరదయ్య డొనేట్ చేసిన పండ్లు, బిస్కట్, బ్రెడ్‌లు వారికి అందించారు. ఈ కార్యక్రమంలో వెపినాపి వైద్యాధికారి డాక్టర్ వి.వి.ఎస్ సూర్య ధర్మేంద్ర, ఫిజియోతెరఫిస్ట్ నరసింహులు, డిపిఎంఓ, ఎఎస్ఎంఆర్ కాంతమ్మ, విజయలక్ష్మి, హెల్త్ అసి స్టెంట్‌లు ప్రసాద్, జి.సి వరదయ్య, ఎంఎల్ హెచ్ పి సరిత, సిస్టర్ సెలీనా కుమారి పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో "ఇదేం ఖర్మ మన రాష్టానికి

విశాలాంధ్ర-నెల్లూరు: కలిగిరి మండలం లోని పోలంపాడు గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్టానికి కార్యక్రమం మండల టీడీపీ కన్వీనర్ బిజ్జం క్రిష్టా రెడ్డి ఆధ్వ ర్యంలో నిర్వహించారు. టిడిపి నాయకు లు కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి "ఇదేం ఖర్మ' కరపత్రాలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హయాంలో అమలైన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రస్తుత జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో అన్ని వర్గాలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. వైసీపీ పాలనలో నిత్యావసర వస్తువులు, ధరలు, పన్నులు ఎలా పెరిగాయో ప్రజలు గమనించాలని కోరారు. జగన్ కు మరో ఛాన్స్ ఇస్తే రాష్టం సర్వనాశనం అయిపోవడం ఖాయమని ఈ సారి ఎన్నికల్లో టిడిపిని గెలిపెంచి రాష్ట్ర అభివృద్ధి కి సహకరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం లో మండల క్లస్టర్ ఇంచార్జ్ లు చీమల తాతయ్య, కల్లూరి చంద్రమౌళి, మండల ప్రధాన కార్యదర్శి వెంగపనాయుడు, మాజీ మండల కన్వీనర్ జయ రామిరెడ్డి, మదన్, మహేష్, మాధవ, బాబు స్వర్ణ కొండయ్య, బొగ్గవరపు వేణు కొండల రావు పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మునిసిపాలిటిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

- పారిశుధ్యం, సమస్యలపై ప్రత్యేక దృష్టి
- కావలి ఆర్డీవో, మునిసిపాలిటి ప్రత్యేక అధికారి వి.కే. శీనా నాయక్

విశాలాంధ్ర - కావలి: మునిసిపాలిటీ ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని కావలి ఆర్డీవో, మునిసిపాలిటి ప్రత్యేక అధికారి వి.కే. శీనా నాయక్ తెలిపారు. సోమవారం పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో మునిసిపల్ డిఈ శ్రీనివాసరావు తో కలసి సచివాలయ శానిటరీ సెక్రెటరీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10రోజుల నుండి ప్రత్యేకంగా మునిసిపాలిటీ పై దృష్టి పెట్టామన్నారు. మునిసిపాలిటీ లో పారిశుధ్యం, సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. గతం కంటే బిన్నంగా మార్పు తీసుకోనివస్తామని తెలిపారు. మునిసిపాలిటీ లో పందులు బెడద లేకుండా, నీరు, లైటింగ్, ఇతర సమస్యలు లేకుండా చూస్తామన్నారు. టౌన్ ప్లానింగ్ లో సమస్యలు అన్ని పరిష్కరిస్తామని అన్నారు. నిధులు, పనులు గురించి సిబ్బందితో చర్చించుకొని 2 నుండి 3 నెలల లోపు కావలి మునిసిపాలిటీని అగ్రభాగాన నిలబెడతామని అన్నారు. మునిసిపాలిటీ లో 27 మంది శానిటరీ సెక్రెటరి లు, 20 మంది మేస్త్రీలు, 350 మంది కార్మికులు, నలుగురు శానిటరీ ఇన్స్పెక్టర్లు ఉన్నప్పటికీ సమన్వయం లేక పారిశుధ్యం అధ్వానంగా తయారైందని అన్నారు. పూర్తిగా మునిసిపాలిటి పై దృష్టి పెట్టి సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ఆదర్శవంతమైన మునిసిపాలిటి గా తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు.

జెవివి ఆధ్వర్యంలో ప్రారంభమైన జాతీయ సైన్స్ డే పోటీలు

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని రెడ్ క్రాస్ భవనంలో జనవిజ్ఞాన వేదిక కావలి పట్టణశాఖ జాతీయ సైన్స్ దినోత్సవ పోటీలు అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. సోమవారం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో 120 మంది ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు పాల్గొన్నారు. పోటీలను పట్టణ శాఖ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు తమ సందేశంతో ప్రారంభించారు. 21వ శతాబ్దం చేరేనాటికి మానవ సమాజం శాస్త్రీయ దృక్పథంతోనే పలు వైజ్ఞానిక పరిశోధనలతో ప్రగతి పథంలో పయనిస్తున్నా మూఢవిశ్వాసాలు అడ్డుపడు తున్నా యన్నారు. భావి పౌరులైన బాలలలో శాస్త్రీయ ధోరణిని పెంపొందించి ఉత్తమ పౌరసమాజం నిర్మిం చేందుకే ఈ పోటీలు పెడుతున్నామన్నారు. గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ బాల్యం నుండే మూఢనమ్మకాలను విడనాడే ఆలోచనలను పెంచుకో వాలని, చంద్రుడిపై పరిశోధనలు జరుపు తున్న సైన్స్ యుగంలో మగపిల్లవాడు పుట్టాలంటే చెవిలో పసరు పోయిం చుకోవాలనే మూఢవిశ్వాసంతో కొందరు ఆలోచించడం విచారక రమన్నారు. కార్యవర్గ సభ్యురాలు సి. శారద మాట్లాడుతూ పోటీల వారోత్స వాలలో అత్యధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని విజేతలు కావడమేగాక తాము ఇచ్చిన అంశాలైన "ప్రకృతి రక్షణ -మన సంరక్షణ", "నిత్య జీవితంలో సైన్స్" వంటివి విద్యార్థుల్లోని సహజ ప్రతిభను వెలికి తీస్తుందని అలాంటి ఆలోచనతో ప్రత్యేక అంశాలు ఇవ్వడం జరిగిందన్నారు. మంగళవారం జరిగే వక్తృత్వపోటీ ఉదయం 9.30 కు ఖచ్చితంగా ప్రారంభమౌతుందని, విద్యార్థులు సకాలంలో పోటీల స్థలం అయిన రెడ్ క్రాస్ భవన్ కు చేరుకోవాలని అన్నారు. సెక్రెటరీ హరనాథ్, జాయింట్ సెక్రెటరీ ఖాదర్ బాషా, జాన్, శేషయ్య, వెన్యూ ఇంచార్జ్ హరినారపరెడ్డి తదితరుల సందేశాల అనంతరం వ్యాసరచన పోటీలను ప్రారంబించారు. తల్లితండ్రులు , ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు తమ పిల్లలను ప్రోత్సహించి పోటీలను విజయవంతం చేయాలని 15 చిత్రలేఖనం, 16 శాస్త్రీయ జానపద నృత్య పోటీలు, 17 సందేశాత్మక పాటల పోటీలు జరుగుతాయని, ఆఖరు రోజున సైన్స్ క్విజ్ జరుగుతుందని అధ్యక్ష కార్యదర్శులు పేర్కొన్నారు.

మినుము రైతులు రైతుభరోసా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

విశాలాంధ్ర- పలేటివారిపాలెం: మండలంలోని రైతులు ఈ రబీ సీజన్లో సాగు చేసిన మినుములను ప్రభుత్వం వారు మార్కెట్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తారని, రైతులందరూ సంబంధిత రైతు భరోసా కేంద్రంలోని వ్యవ సాయ, ఉద్యాన సహాయకుల ద్వారా రిజిస్ట్రేషన్ చేయించు కోవాలనిమండల వ్యవ సాయ శాఖఅధికారి యం.హేమంత్ భరత్ కుమార్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మద్దతు ధర క్వింటాలుకు 6,600 రూపా యలు ఇచ్చి కొనుగోలు చేస్తోందన్నారు. ప్రభుత్వం మినుము లను రిజిస్ట్రేషన్ చేసుకున్న వారి దగ్గర మాత్రమే కొనుగోలు చేస్తుందన్నారు. మండలం లోని రైతులందరూ మీ గ్రామంలోని రైతు భరోసా కేంద్రం లో రిజిస్ట్రేషన్ చేయించుకొని మద్దతు ధర పొందాలని ఈ సందర్భంగా ఆయన రైతులకు తెలిపారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుచేయండి: కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:తూర్పు రాయలసీమ నియోజ కవర్గ శాసన మండలి (ఎమ్మెల్సీ) స్థానాలకు జరగనున్న ఎన్నికల దృష్ట్యా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) పటిష్టంగా అమలు చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ లోని కమిషనర్ కార్యాలయంలో నగర పాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఈనెల 16వ తేదీన చిత్తూరు - నెల్లూరు - ప్రకాశం పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి స్థానాల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనుందని, షెడ్యూల్ ప్రకారంగా మార్చి నెల 13 వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నారని తెలిపారు. ఎన్నికల నియమావళి సూచించిన అన్ని అంశాలు నగర వ్యాప్తంగా అమలు చేసేందుకు అధికారులు కృషి చేయాలని కమిషనర్ సూచించారు. నగర వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున స్పందన వేదికను తాత్కా లికంగా రద్దు చేశామని కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ ఎస్.ఈ సంపత్ కుమా ర్, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, టి.పి.ఓ ప్రసాద్ రావు, టౌన్ ప్లానింగ్ డి.సి.పి దశయ్య, తహశీల్దార్ నిర్మలానంద బాబా, ఎన్నికల విభాగం చక్రపాణి పాల్గొన్నారు.

రేషన్ షాప్ లో విజిలెన్స్ అధికారుల తనిఖీలు

- డీలర్ పై కేసు నమోదు

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మేజర్ పంచాయతీలోని షాపు నంబరు4లో సోమవారం విజిలెన్స్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి. సుధాకర్ రెడ్డి తన బృందంతో కలిసి తనిఖీలు నిర్వహించి ఆన్ లైన్ రిజిస్టర్ ప్రకారం ఉండవలసిన నిల్వలకు, దుకాణంలో ఉన్న నిల్వలకు, వ్యత్యాసం ఉండడంతో షాపు నిర్వాహకులు పద్మావతి, శ్రీనివాసులపై కేసు నమోదుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా రేషన్ దుకాణాలు, ఎండియు వాహనాలను తనిఖీ చేస్తున్నామని ఆ క్రమంలో బోగోలులోని షాపునెంబరు4 నుతనిఖీ చేయగా 380 మంది లబ్దిదారులకు గాను215 మందికి బియ్యం పంపిణి చేశారని, ఇంకా పంపిణీ చేయవలసిన 1800 కేజీల బియ్యం నిల్వలు లేవన్నారు. ఈ విషయమై డీలర్ నిప్రశ్నించగా వర్షానికి తడిచి పోవడంతో పారవేశామని బదులిచ్చాడన్నారు. ఈ విషయంపై నిత్యావసర సరుకుల చట్టం 6,(ఏ)ప్రకారం కేసు నమోదు చేస్తున్నా మన్నారు. గత వారంలో కూడా బోగోలులోని చెంచులక్ష్మిపురంలో 2 41, 440 విలువగల నిత్యావసర సరుకులు పక్కదారి పట్టడంతో కేసునమోదు చేశామన్నారు. ఈ తనిఖీలలో మైనింగ్ ఏజీ సిహెచ్. సుబ్బయ్య, బోగోలు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, వీఆర్వో కిరణ్ సిబ్బంది రమణ, సురేష్ వున్నారు.

శ్మశాన భూమి ఆక్రమణ నుండి కాపాడాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు కలెక్టర్ కార్యాల యంలో డిఆర్వో వెంకట నారాయణమ్మ కి ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ జియాఉల్ హక్ అధ్యక్షతన వినతి పత్రం సమర్పించారు. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో రాంకోట నగర్ లోని శ్మశాన భూమిని కొందరు ఆక్ర మించుకొని ప్లాట్లుగా వేశారు. శ్మశానంలో కాలువ నీళ్లు ప్రవహించి బురదగా మారి పోయింది. శ్మశానాన్ని సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేసి కాలువ నీళ్లు ప్రవహించ కుండా ప్రహరీ గోడ నిర్మించిన శ్మశానానికి ఆక్రమణ దారుల నుంచి కాపాడాలని కోరుతున్నారు. 3 వ మైలు నవలాకుల తోట మెయిన్ రోడ్డు ఎంక్రోజ్‌మెంట్ చేసేటప్పుడు దేవాలయాలు, దర్గాలకు సంబంధించిన గోడలు తొలగించారు. ఎక్కువ మంది పేద ప్రజలు తమ ఇళ్లను కోల్పోయారు. చిన్న చిన్న షాపులు కూడా తొలగించేశారు. అన్నింటినీ తొలగించి ఒక షాపు మాత్రం తొలగించ లేదు. దీని వల్ల తమ షాపులు కనిపించక చాలా ఇబ్బంది పడుతున్నామని దయచేసి అడ్డంగా వదిలేసిన షాపును తొలగించి మట్టిని తోలుకుపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లో సర్వే నెంబరు 536 లో 88 సెంట్లు వక్ఫ్ బోర్డు భూమిని కొందరు ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టారు. దయచేసి అక్కడ జరుగుతున్న నిర్మాణాలు ఆపి వక్ఫ్ బోర్డు భూమి అన్యాక్రాంతం కాకుండా చూడాలని ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ జియాఉల్ హక్ కోరారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ షాహుల్, సయ్యద్ రహమాన్, హఫీజ్ ఉల్లా, షేక్ ఇల్యాస్, షేక్ రఫీ, షేక్ కరిముల్ల, షేక్ జిన్ను, షేక్ జాఫర్, షేక్ జమీర్ , అబ్దుల్ గఫూర్, షేక్ జబ్బార్ పాల్గొన్నారు.

మండల అభివృద్ధి అధికారిగా వీర్రాజు బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండల అభివృద్ధి అధికారిగా పనిచేస్తున్న అమొసు బాబు దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడం తో అమొసు బాబు స్థానంలో ఇన్‌చార్జి మండల ఎంపిడిఓ గా సోమవారం మండల పంచాయతీ విస్తరణా ధికారి (ఈవోపీఆర్డీ) కె. వీర్రాజు బాధ్యతలు చేపట్టారు.

ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యంతో జిల్లా వైద్య శాఖ అధికారి సమీక్ష

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో సోమవారం ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెంచల య్య ఆధ్వర్యంలో సోమవారం సమీక్షా సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా జిల్లాలో ఎక్కువ సిజేరియన్ ఆపరేషన్లు జరుగుతున్నాయని వీటికి గల కారణా లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ పెంచలయ్య విశ్లేషించారు. వీలైనంత వరకూ సాధారణ ప్రసవాలు జరిగేటట్లు ప్రయత్నించాలని గైనకా లజిస్టులను, ప్రైవేటు ఆసుపత్రుల యాజ మాన్యానికి సూచించారు. ఐఆర్‌ఏడి (ఇరాడ్) యాప్‌లో రోడ్డు ప్రమాదాలు గురైన వారి వివరాలను అపల్‌లోడ్ చేయాలని ప్రమాదం జరిగిన వెంటనే ఆసుపత్రికి తీసుకొచ్చిన వ్యక్తి వివరాలూ గోప్యంగా ఉంచి సదరు వ్యక్తికి ఐదువేలు రూపాయలు పారితోషకం ఇస్తామని డాక్టర్ స్వరూప తెలిపారు. ఆరోగ్యశ్రీ కింద రోగులకు ఉచిత సేవలు అందించడంలో అలసత్వం ప్రదర్శించకూడదని ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. ఐహెచ్ఐపి పోర్టల్ లో నోటిఫైడ్ వ్యాధులు వివరాలను అప్లోడ్ చేయాలనీ ఎపిడి మియలజిస్ట్ డాక్టర్ భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డెమో శ్రీనివాస రావు, ఎస్వో సహన డాక్టర్ సునీల్, హెచ్ఇఐవో నరసింహారావు, హెల్త్ ఎడ్యుకేటర్ సునీత ,సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం: మంత్రి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూ రు: సర్వేపల్లి నియోజక వర్గం వెంకటాచలం మండ లం ఇస్క పాళెం సచివాలయ పరిధిలో తాటిపర్తి పాళెం పంచాయతీ గ్రామంలో "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఇంటింటికి వెళ్లి ఆయా కుటుంబాలతో మమేకమవుతూ, వారి సమస్యలు తెలుసుకుంటూ, వారు పొందిన సంక్షేమ లబ్దిని తెలిపే బుక్ లెట్లను అందించారు. ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి నిలబెట్టు కుంటు న్నారని పేర్కొన్న మంత్రి పేర్కొన్నారు. రాజకీ యాలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేస్తున్నామని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వివరించారు. సర్వేప ల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులను తీసుకో వచ్చామని మంత్రి పేర్కొన్నారు.

టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: టీడిపి నెల్లూరు జిల్లా లీగల్ సెల్ ఆధ్వర్యంలో టీడిపి మద్ద తు తో తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ శాసన మండలి అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ స్వయంగా నెల్లూరు జిల్లా కోర్టు ప్రాగణం లో వున్న అన్ని కోర్టులల్లో వున్న న్యాయ వాదులను , ఉద్యోగులను ,సిబ్బందిని , న్యాయవాద గుమా స్తాలను కోర్టు ప్రాంగణంలో సోమవారం కలిసి తనను గెలిపించాలని కోరారు. మార్చి 13వ తేదీన జరిగే శాసన మండలి ఎన్నికల్లో తనకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

గిరిజన బాలికల గురుకుల పాఠశాలను సందర్శించిన జడ్జి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: హైకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం నెల్లూరు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి డాక్టర్ సి యామిని ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ ఎం.శ్రీనివాసులు నాయక్ ఆధ్వర్యంలో సోమవారం నగరం లోని పొదలకూరు రోడ్డు వాటర్ ట్యాంక్ సమీపంలోని ప్రభుత్వ గిరిజన బాలికలు గురుకుల పాఠశాలను సందర్శించారు. పిల్లలకు భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన ప్రత్యేకమైన హక్కు లు ప్రాథమిక హక్కులు రాజ్యాంగ నిర్మాతలు ప్రతి పౌరుడికి ఇతర హక్కులతో పాటు ప్రాథమిక హక్కులు తప్పని సరిగా ప్రభుత్వం అమలు చేయాలని సూచించారు. ఈ హక్కులు స్వాతంత్ర ప్రతీకలుగా రాజ్యాంగ సూత్రాలకుఅనుగుణంగా వర్తిస్తాయని భారత రాజ్యాంగంలోని మూడవ అధ్యాయం లో 14 నుండి 32 అధికరణలు ఈ ప్రాథమిక హక్కుల హామీని ఇచ్చాయని పేర్కొన్నారు. భారతదేశంలో ప్రజాస్వామ్య సూత్రాలను విలువలను విశ్వసించి అమలు చేస్తున్న దేశం కావడం విశేషం అన్నారు. ప్రాథమిక హక్కులను గురించి పిల్లలకు వివరించారు. పిల్లలందరూ బాగుగా చదువుకోవాలని మంచిగా అందరూ వృద్ధిలోకి రావాలని తల్లిదండ్రులకు, దేశానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి ఎం.శ్రీనివాసులు నాయక్ అక్కడ ఉన్న భోజనం వసతులను పరిశీ లించారు. పిల్లలకు భోజన వసతులు సక్రమంగా అందుతున్నాయా? లేవా అని పిల్లల ను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు ఏమైనా అవసరమయ్యే మౌలిక వసతు లను జిల్లా న్యాయ సేవ అధికార సంస్థలను సంప్రదించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి సుజాత కె. రాజేశ్వరి పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఈలకు కోవిడ్‌లో ఎలాంటి రక్షణ ఇచ్చారు?

- పార్లమెంటులో ప్రశ్నించిన ఎంపీ ఆదాల

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: సూక్ష్మ ,చిన్న,మధ్య తరహా పరిశ్రమలకు కోవిడ్-19 సమయంలో మొండి బకాయిల నుంచి ఎలాంటి రక్షణను ఇచ్చారని నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సోమవారం పార్లమెంట్లో ప్రశ్నించారు. ఈ పరిశ్రమలకు ఎలాంటి పథకాలను అన్వయింపజేసి ఊరట కల్పించారని కూడా అడిగారు. కేంద్ర ఆర్థిక శాఖ ఉప మంత్రి డాక్టర్ భగవత్ కరాడ్ రాతపూర్వకంగా సమాధానం ఇస్తూ సూక్ష్మ,చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు మొండి బకాయిల నుంచి రక్షణ కల్పించే నిమిత్తం ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారంటీ స్కీం 2020 మే నెలలో ప్రారంభించినట్లు తెలిపారు. ఆత్మ నిర్భర్భారత్ అభియాన్ అర్హత కలిగిన ఈ పరిశ్రమలు తిరిగి ప్రారంభించడానికి, కొనసాగిండానికి 2023 జనవరి నెలాఖరు వరకు 3.61లక్షల కోట్ల రూపాయలకు హామీలు ఇచ్చినట్లు తెలిపారు. దీనివల్ల1.19 కోట్ల మంది ప్రయోజనం పొందినట్లు పేర్కొన్నారు. దీంతో పాటు వ్యాపారులకు, పారిశ్రామిక వేత్తలకు ఎన్నో వెసలు బాట్లు కల్పించినట్లు తెలిపారు.

ఎంపిడిఓ వీర్రాజును మర్యాద పూర్వకంగా కలిసిన గెడ్డం

విశాలాంధ్ర-రాపూరు:మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు చేపట్టిన వీర్రాజును రాపూరు మండల వైసీపీ నాయకులు ఎలుగోను స్థానికులు గెడ్డం వెంకట రమణారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందించారు.

ప్రపంచ రేడియో దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మానవ చరిత్రలో రేడియో అత్యంత ఉపయోగకరమైన ప్రసార మాధ్యమంగా నిరూపితమైంది. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె. మురళీమోహన్ రాజు పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నెల్లూరు కొండాయపాలెం లోని నగరపాలక ప్రాథమిక పాఠశాలలో 'ప్రపంచ రేడియో దినోత్సవం' సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నెహ్రూ యువకేంద్ర జిల్లా అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ నూతన ఆవిష్కరణల ద్వారా రేడియో మాధ్యమాన్ని ప్రపంచం నలుమూలలా, అన్నివర్గాల వారికి అందుబాటులోకి తెచ్చిన శాస్త్ర పరిశోధకులకు కృతజ్ఞతలు తెలపాలని వివరిం చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎమ్.భాస్కర్‌రావు, స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షులు ముదిగొండ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు హరీష్ పాల్గొన్నారు.

ఆర్ఎంపి దారుణ హత్య

విశాలాంధ్ర - నెల్లూరు: వెంకటగిరి - రాపూరు జాతీయ రహదారిపై తెలుగుగంగ కాలువ దగ్గర షేక్ సంధానిబాషా (47) దారుణ హత్యకు గురయ్యాడు. మృతుడు ప్రయివేటు ఆర్ఎంపీగా మోపూరులో విధులు నిర్వహించుకుని వెంకటగిరికి తిరిగి వెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. తెలుగుగంగ కాలువ దగ్గర కత్తులతో పొడిచి గుర్తుతెలియని దుండగులు పరారయ్యారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి విచారణ చేపట్టారు.

దేశంలోని గిరిజనాభివృద్ధికి ఏ పథకాలు అందిస్తున్నారు?: ఎంపీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ స హా దేశంలోని గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధికి ఎలాంటి పథకాలను అమ లు చేస్తున్నారని నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి లోక్‌సభలో సోమవారం ప్రశ్నించారు. గత మూడు ఏళ్లలో వారి అభివృద్ధి కోసం ఏ మేరకు నిధులను కేటాయించారని కూడా అడిగారు. కేంద్ర గిరిజన వ్యవహారాల ఉప మంత్రి రేణుకా సింగ్ సరుత రాతపూర్వకంగా సమాధానం ఇస్తూ ఆంధ్రప్రదేశ్ సహా దేశంలోని గిరిజనుల సమగ్ర అభివృద్ధి కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఇందుకు గాను అధిక మొత్తంలో నిధులను కూడా కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్య, ఆరోగ్యం, పారిశుధ్యం, నీటి సరఫరా, జీవనోపాధి తదితర విషయా లు ఇందులో ఉన్నాయని తెలిపారు. ఈ పథకాలకు ఉద్దేశించి బడ్జెట్లో నిర్దిష్ట మొత్తాన్ని కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు.

భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి: సీఐ

విశాలాంధ్ర-లింగసముద్రం:మహాశివరాత్రి పండుగ పర్వదినం పురస్కరించుకొని మొగిలిచెర్లలోని దేవాలయాల వద్దకు వచ్చే భక్తులు ఏ లాంటిఇబ్బందులు పడకుండా తగిన చర్యలు తీసుకుంటామని గుడ్లూర సీఐ జి.సుబ్బారావు సోమవారం లింగసముద్రం లో శ్రీతిరుమణిశెట్టి కోటయ్య మందిరాన్ని మొగిలిచెర్లలోని దత్తాత్రేయస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఎస్ఐ ఆవుల వెంకటేశ్వర్లుతో కలిసి ఆయను దేవాలయాల నిర్వాహకులు పవని నాగేంద్ర ప్రసాద్, తిరుమణిశెట్టి కోటయ్య నిర్వాహకులు తో దేవాలయం వద్ద ఏర్పాట్లపై చర్చించారు. దేవాలయం వద్దకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని పలు సూచనలు చేశారు. ఆర్టీసీ బస్సులు, ఆటోలు, ఇతర వాహనాలకు రెండు చోట్ల పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. ఈ తిరునాళ్ళ సందర్భంగా ఎలాంటి ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని సీఐ చెప్పారు. ఈ శివరాత్రికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు సీఐ చెప్పారు.

16న శ్రీ చక్ర చర ప్రతిష్ట మహోత్సవం

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ఏఎస్ పేట మండలం చిరమన గ్రామంలో వెలసిన కామాక్షి దేవి సమేత చంద్రమౌళిశ్వర స్వామి వారి ఆలయంలో ఈనెల 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకు కామాక్షి దేవికి శ్రీ చక్ర చర ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించ నున్నట్లు నిర్వాహ కులు మద్దూరు వజ్రమ్మ తెలిపారు. నిర్వాహకులు మద్దూరు వజ్రమ్మ, నాగిరెడ్డి వెంకటేశ్వర్లు.. శ్రీలక్ష్మి దంపతులు ఆధ్వ ర్యంలో వేద పండితులు మంత్రోచ్చారణలతో మూడు రోజుల పాటు ప్రత్యేక పూజ లు, హోమాలు నిర్వహిస్తారు. 14వ తేదీ ఉదయం విఘ్నేశ్వర పూజతో కార్యక్రమాలు మొదలవు తాయని దీక్షాధారణ రక్షాబంధన స్వామి అమ్మవార్లకు అభిషేకాలు నిర్వహిస్తారన్నారు. సాయంత్రం 6 గంటలకు అఖండ స్థాపన చతుర్ షష్టి యోగిని మండపం, మహాగణపతి హోమం, జలాధివాసం ఉంటుందన్నారు. 15వ తేదీ గణపతి పూజతో మొదలై బాలా మంత్ర హోమం, హారతి ,మంత్రపుష్పం ,సాయంత్రం కుంకుమార్చన మండప అర్చన రాత్రి చండీ హోమం, దాన్యాధివాసం, వస్త్రాధివాసం, పుష్పాదివాసం, హారతి కార్యక్ర మాలు ఉంటాయన్నారు. 16వ తేదీ, గణపతి పూజ పుణ్యాహవాచన పంచదశ హోమం, యంత్ర హోమం, శ్రీ చక్ర చర ప్రతిష్ట ,ప్రాణ ప్రతిష్ట ,మహా పూర్ణాహుతి, కుంభాభిషేకం, సర్వదర్శనం, వేద ఆశీర్వచనం ఉంటాయన్నారు. ఆలయ పూజారి సురేష్ స్వామి ఆధ్వర్యంలో వేద పండితులు పూజలు నిర్వహిస్తారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీ కామాక్షి దేవి సమేత చంద్రమౌళీశ్వర స్వామి వారి కృపాకటాక్షాలు పొందాలని, తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరుతున్నామన్నారు. 18వ తేదీ శనివారం మహాశివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణం లింగోద్భావ కాలంలో స్వామివారికి రుద్రాభిషేకం, పార్వతీ పరమేశ్వరుల గ్రామోత్సవం నిర్వహి స్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహకులు తెలిపారు. పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహిస్తారు.

పెంచలకోన ఆలయంను సందర్శించిన దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారులు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోన లో వెలసి న పెనుశిల లక్ష్మీ నర సింహ స్వామి దేవస్థానం ను సోమవా రం దేవాదాయ ధర్మాదాయ శాఖ, ప్రధాన కార్యా లయ ఎస్టేట్స్ అధికారి ప్రాంతీయ సంయుక్త కమిషనర్ ఎస్ఎస్ చంద్రశేఖర్ ఆజాద్, కర్నూలు డిప్యూటీ కమిషనర్ రానా ప్రతాప్ విచ్చేసి ఆలయ భూములు, అభివృద్ధి పనులు గురించి, భక్తులకు కల్పించవ లసిన పలు సదుపాయాలు గురించి తెలుసుకుని పలు సూచనలు చేశారు. వారిని ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వ హణాధికారి జనార్ధన్ రెడ్డి, ప్రధాన అర్చకులు , వేద పండితులు, ఆలయ సిబ్బంది వారికి ఆలయ మర్యాదలతో దర్శనాలు ఏర్పాటుచేసి తీర్థ ప్రసాదాలు అందించారు.

శస్త్ర చికిత్స ద్వారా మూర్ఛను నయం చేయొచ్చు..

- డాక్టరు ఎన్ఎస్ సంపత్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: శస్త్ర చికిత్స ద్వారా మూర్ఛ వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని నారాయణ హాస్పిటల్ న్యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎన్ఎస్ సంపత్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ మూర్ఛ వ్యాధి అవగాహన దినోత్సవం సందర్భంగా నారాయణ హాస్పిటల్ లోని డాక్టర్ బి.సి.రాయ్ లెక్చరర్ గ్యాలరీలో పీఎంపీ అసోసియేషన్ సభ్యులకు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు, మూర్ఛ వ్యాధిగ్రస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.హరి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో డాక్టర్ ఎన్.ఎస్ సంపత్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటివరకు మూర్ఛ వ్యాధి గ్రస్తులు స్వేచ్ఛా యుత జీవితాన్ని గడపలేక మానసికంగా కృంగిపోతుండేవారని, ఉన్నత చదువులు చదువుకోవాలన్నా, వైవాహిక జీవితంలో అడుగు పెట్టాలన్నా, ఒంటరిగా ప్రయాణం చేయాలన్నా వీలుకాక మానసిక వికలాంగులుగా మిగిలిపోతుండేవారు. కొందరు ఈమూర్ఛ వ్యాధికి సరైన అవగాహన, ఆర్థిక స్థోమతతో సంబంధిత చికిత్సలు చేయించుకోవడంలో వీలుకాక మరణాలు సంభవించిన సంఘటనలు కూడా ఉన్నాయన్నారు. అయితే ఇప్పుడు ఈ సమస్యను సమూలంగా రూపుమాపే సరికొత్త వైద్య విధానాన్ని నారాయణ హాస్పిటల్ అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఇప్పటి వరకు సుమారు 50 మంది వరకు ఈ శస్త్ర చికిత్సలు చేయించుకుని సాధారణ జీవితాన్ని గడుపుతున్నారన్నారు. అంతేకాకుండా సదస్సులో మూర్ఛ వ్యాధి ఎలా వస్తుంది? మూర్ఛ వ్యాధి లక్షణాలు తదితర అంశాలను డాక్టర్ ఎన్ఎస్ సంపత్ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలిపారు. నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.హరి ప్రసాద్ మాట్లాడుతూ అతి త్వరలో ఒక సరికొత్త ప్యాకేజీని మూర్ఛవ్యాధిగ్రస్తుల కోసం అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు, శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పూర్తిగా ఉచితంగా చేసేందుకు నారాయణ హాస్పిటల్ లో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. పీఎంపీ గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్ మాట్లాడుతూ అంతర్జాతీయ మూర్ఛవ్యాధి దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ఈ అవగాహన సదస్సు మూర్ఛ వ్యాధిగ్రస్తులకే కాకుండా ప్రజలకు కూడా కొంత ధైర్యాన్ని, అవగాహనను కల్పించిందన్నారు. పీఎంపీ అసోసియేషన్ ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కలిగి కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీఎంపీ జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్, నారాయణ హాస్పిటల్ ఏజీఎం చౌకచర్ల భాస్కర్ రెడ్డి, పిఎంపి నాయకులు గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, పోదిలి మోహన్ పాల్గొన్నారు. అనంతరం మూర్ఛ వ్యాధిపై అవగాహన పుస్తకాన్ని ఆవిష్కరించి, తదనంతరం నారాయణ హాస్పిటల్ న్యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎన్ఎస్ సంపత్ కుమార్ ను ఘనంగా సత్కరించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా గ్రామీణ ప్రాంతాల్లో పథకాల అమలు పనితీరు భేష్

జాతీయ పర్యవేక్షక కమిటీ సభ్యులు అంబటి శ్రీనివాసరావు, కిరణ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా గ్రామీణ ప్రాంతాల్లో అమలు చేస్తున్న అనేక పథకాల అమలులో జిల్లా పనితీరు చాలా బాగుందని జాతీయ పర్యవేక్షక కమిటీ సభ్యులు అంబటి శ్రీనివాసరావు, కిరణ్ పేర్కొన్నారు. పది రోజుల పాటు జిల్లాలోని వివిధ గ్రామాల్లో పర్యటించిన కమిటీ సభ్యులు సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టరు చక్రధర్ బాబుతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు క్షేత్ర స్థాయిలో తాము పరిశీలించిన అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ప్రధానంగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, పింఛన్లు, ఉపాధి హామీ, స్వయం సహాయక బృందాల పనితీరుపై లబ్దిదారులతో ముఖాముఖిగా మాట్లాడి అనేక పథకాల అమలు తీరును పరిశీలించించినట్లు కమిటీ సభ్యులు కలెక్టర్ కు వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో గ్రామీణ ప్రాంతాల్లో అమలు చేస్తున్న అనేక పథకాల పనితీరు జిల్లాలో చాలా బాగుందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఏ, డ్వామా, హౌసింగ్ పీడీలు సాంబశివారెడ్డి, వెంకట్రావు, వెంకట దాస్, జడ్పీ సీఈవో చిరంజీవి పాల్గొన్నారు.